క్లుప్తంగా

ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

చెన్నేకొత్తపల్లి: 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏపీ మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు గురువారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు. ప్రవేశ పరీక్షలో పాస్ అయిన విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని తెలిపారు. అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు జరుగుతున్నాయని వెల్లడించారు. పై తరగతులతో పాటు ఇంటర్‌లో ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో చేర దలచిన విద్యార్థులు కళాశాల పని వేళల్లో సర్టిఫికెట్లతో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో మహా చండీయాగం


చండీయాగం నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని గుడ్డిబావి వీధిలో ఉన్న త్రిలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా మహా చండీయాగం నిర్వహించారు. ఆలయ అర్చకులు రాఘవశర్మ త్రిలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం మహా చండీయాగం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని హోమం వద్ద పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

రుణాలు రెన్యూవల్ చేసుకోండి

అమడగూరు: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో పంట రుణాలను తీసుకున్న రైతులు ఈ నెల 15లోగా రెన్యూవల్ చేసుకోవాలని అమడగూరు బ్యాంకు సిబ్బంది తెలిపారు. ఇప్పటికే 95 శాతం మంది రైతులు వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన రైతులు జామీనుదారులను తీసుకువచ్చి, వడ్డీ చెల్లించి ఈ నెల 15 లోపు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. తర్వాత వడ్డీ చెల్లించినా ప్రభుత్వ పరిహారం వర్తించవన్నారు.

జిల్లా క్రికెట్ జట్టుకు బాలికల ఎంపిక


క్రీడాకారిణులను అభినందిస్తున్న కోచ్‌లు

ధర్మవరం అర్బన్: వెంకటగిరిలో ఈనెల 7నుంచి 13వరకు జరుగనున్నఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నీకి అండర్–19, అండర్ –23 విభాగంలో ధర్మవరం నుంచి ముగ్గురు బాలికలు ఎంపికైనట్లు కోచ్‌లు రాజశేఖర్, వృద్విలు తెలిపారు. పట్టణానికి చెందిన నాగజ్యోతి, తేజుదీపికలు అండర్–19 విభాగంలో అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్–23 జిల్లా జట్టుకు అనూష ఎంపికైనట్లు తెలిపారు. సదరు క్రీడాకారిణులను గురువారం అభినందించారు.

ముగిసిన శిక్షణా శిబిరం


నీట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: ముదిగుబ్బ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరం గురువారం ముగిసింది. ఎంఈఓ రమణప్ప హాజరై మాట్లాడారు. నీట్‌లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థి గణేష్ నాయక్, జ్యోతి ప్రసాద్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. గ్రంథాలయ అధికారి బొజ్జే నాయక్, పాముదుర్తి గ్రంథాలయ అధికారి ప్రతాప్ పాల్గొన్నారు.

జోరుగా విత్తన వేరుశనగ పంపిణీ

- ఇంతవరకు 14,560 మంది రైతులకు 13,030.39 క్వింటాళ్ల పంపిణీ

మడకశిర: నియోజకవర్గంలో జోరుగా విత్తన వేరుశనగ పంపిణీ సాగుతోంది. మడకశిర వ్యవసాయ డివిజన్ పరిధిలోని 71 ఆర్బీకేల్లో ఇంత వరకు 14,560 మంది రైతులకు 13,030.39 క్వింటాళ్ల విత్తనకాయలను పంపిణీ చేసినట్లు ఏడీఏ కృష్ణమీనన్ తెలిపారు. మడకశిర మండలంలో 4,819 మంది రైతులకు 4003, అమరాపురం 3,719 మంది రైతులకు 3,356.30, గుడిబండ 3,119 మంది రైతులకు 2,796, అగళి 1,726 మంది రైతులకు 1,465.60, రొళ్ళ మండలంలో 1,177 మంది రైతులకు 1,409.49 క్వింటాళ్ల చొప్పున విత్తనాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంకా విత్తనం అవసరమైన రైతులు ఆర్బీకేల్లో తమ పేర్లను నమోదు చేసుకుంటే అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దంచికొట్టిన వర్షం


ధర్మవరంలో గాంధీనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద చేరిన వర్షపునీటిలో వెళ్తున్న బస్సు


బత్తలపల్లిలో ఆర్డీటీ ఆస్పత్రి సమీపంలో వర్షం నీటితో పొంగి పొర్లుతున్న చెక్‌డ్యాం

బత్తలపల్లి: బత్తలపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. 63.4 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ గురువారం తెలిపారు. వర్షం వల్ల కొన్ని గ్రామాల్లో చిన్నచిన్న కుంటలకు నీరు చేరింది. ఆర్డీటీ ఆసుపత్రి ప్రాంగణంలోని చెక్‌డ్యాం నిండి పొంగిపొర్లింది. వర్షాలు ఆశాజనకంగా కురుస్తుండడంతో రైతుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. పొలాలను దుక్కులు చేసేందుకు వ్యవసాయ పరికరాలను సిద్ధం చేసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలను తీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

ధర్మవరం అర్బన్: ధర్మవరం పట్టణంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రైల్వే అండర్ బ్రిడ్జిలు జలమయం అయ్యాయి. పట్టణంలోని గాంధీనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపునీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ద్విచక్ర వాహన దారులు నీటిలో వెళ్లలేక అవస్థలు పడ్డారు. బస్సులు, కార్లు, పెద్ద వాహనాలు నీటిలో వెళుతుండగా నీరు మొత్తం వాహనాల్లోకి చేరాయి.

నల్లచెరువు: మండల కేంద్రంలో గురువారం ఉరుములతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. దీంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. వారపు


నల్లచెరువులో వర్షం కురుస్తున్న దృశ్యం

సంతలో కూరగాయలు తడిసిపోవడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతీయ రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో పలు ద్విచక్ర వాహన దారులు ఇబ్బందులు పడ్డారు.


చెన్నేకొత్తపల్లి సమీపంలో ఉన్న కొండలో నెలకొన్న పచ్చదనం

పచ్చదనం పరిచేలా..

మొన్నటి వరకూ విపరీతమైన ఎండలకు మోడు వారిన చెట్లు ఇటీవల కురిసిన వర్షాలకు చిగురించాయి. చెన్నేకొత్తపల్లి మండల వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలకు ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తోంది. నేలతల్లికి పచ్చాని రంగేసినట్లు కనువిందు చేస్తోంది. కొండలు, జాతీయ రహదారి పక్కన పెంచిన చెట్లు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఇరువైపులా ఉన్న చెట్లు చూపరులను ఆకర్షించడమే కాదు.. ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. వర్షం రాకతో మూగ జీవాలకు పశుగ్రాసం సమస్య తీరనుంది.

– చెన్నేకొత్తపల్లి:


చెన్నేకొత్తపల్లి సమీపంలో జాతీయ రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లు

మీతోనే ఉంటా.. అధైర్యపడొద్దు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ బీఎస్ మక్బూల్ అహ్మద్


హాజరైన నాయకులు,కార్యకర్తలు

- కార్యకర్తలకు భరోసా ఇచ్చిన కదిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, పార్టీ ఓటమిపై సమీక్ష చేసుకొని ముందుకు సాగుతామని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మాట్లాడారు. ముఖ్యమంత్రిగా జగనన్న దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేసి అన్నివర్గాల ఆదరణ పొందారన్నారు. అయితే పార్టీకి కంచుకోటలుగా ఉన్న గ్రామాల్లో టీడీపీకి మెజార్టీ రావడంపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇక పార్టీ ఓటమిపై కార్యకర్తలు కుంగిపోవాల్సిన అవసరం లేదన్నారు. ఎవరూ అధైర్య పడవద్దన్నారు. టీడీపీ ఇచ్చిన హామీలు అమలయ్యేలా పోరాడుదామన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పార్టీని గెలుపు అంచులు దాకా తీసుకెళ్లిన ఓటరుకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్లు తెలిపారు.

క్షయ వ్యాధి నివారణకు టీకాలు

చెన్నేకొత్తపల్లి: మండలంలోని ఎన్ఎస్‌గేట్ పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో గురువారం క్షయ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రతి గురువారం ఆయా గ్రామాల్లోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో ఎన్ఎస్‌గేట్ డాక్టర్ రవినాయక్, డాక్టర్ ఉదయ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బీసీజీ టీకాలు వేశారు. ఈ కేంద్రాల ద్వారా క్షయ వ్యాధిపై ఉన్న అపోహలు, వాటి నివారణ చర్యలు, క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని వైద్యులు తెలిపారు. క్షయ వ్యాధి నివారణకు బీసీజీ టీకా వేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


న్యామద్దెలలో మహిళకు బీసీజీ టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి


పోస్టర్లు విడుదల చేస్తున్న ఆర్డీఓ భాగ్యరేఖ, ఇతర అధికారులు


హాజరైన అధికారులు, సిబ్బంది

- ఆర్డీఓ భాగ్యరేఖ, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి

పుట్టపర్తి అర్బన్: బాల్య వివాహ నిరోధక చట్టాన్ని పక్కాగా అమలు చేస్తూ బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి సిద్ధం కావాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ, డీఎస్పీ వాసుదేవన్, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి పిలుపునిచ్చారు. చట్టం నిబంధనలపై పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందికి గురువారం శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్డీఓ మాట్లాడుతూ బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు జీఓ ఎంఎస్ 13ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి అధికారులను, సిబ్బందిని నియమించిందన్నారు. బాలికా చదువు ఇంటికి వెలుగు నింపుతుందని, ఈ విషయాలను ఆడపిల్లల తల్లిదండ్రులకు తెలియజేసి బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అనంతరం అర్బన్ డీఎస్పీ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నాయనే సమాచారాన్ని మండల పోలీస్ అధికారులకు చేరవేస్తే వారు వచ్చి తల్లిదండ్రులకు నచ్చజెప్పి చిన్న వయస్సులోనే పెళ్లి చేస్తే జరిగే అనర్థాలను తెలియజేస్తారన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 181కు సమాచారం ఇవ్వాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలలో చెప్పినా పర్వాలేదన్నారు. బాల్య వివాహాలతో జరిగే అనర్థాలపై డీసీపీఓ మహేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం బాల్య వివాహాల నిరోధక చట్టంపై ఏర్పాటు చేసిన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సీడీపీఓలు గాయత్రి, అనురాధ, వరలక్ష్మి, జిల్లా బాలల సమితి పరిరక్షణ అధికారులు నాగలక్ష్మి, మురళీ, ఐసీపీఎస్ అధికారి కొండప్ప, శిశు గృహ సిబ్బంది, వీఆర్‌ఓలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ముఖద్వారం పునరుద్ధరణకు చర్యలు


ధ్వజస్తంభాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి


దుండగులు ధ్వంసం చేసిన ముఖద్వారం

గాండ్లపెంట: కటారుపల్లి క్రాస్ సమీపంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించిన ముఖద్వారం, ధ్వజస్తంభాన్ని కదిరి ఆలయ ఈఓ శ్రీనివాస రెడ్డి గురువారం పరిశీలించారు. నెల రోజుల క్రితం దుండగులు ఇక్కడ గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపి ముఖ ద్వారాన్ని ధ్వంసం చేశారు. దీంతో గాండ్లపెంటకు చెందిన ధర్మకర్త వారసులు, కటారుపల్లి గ్రామస్తులు ఆలయ ఈఓను కలిసి ధ్వజస్తంభం, ముఖ దారాన్ని పరిరక్షించాలని కోరారు. ఆలయ ఈఓ వచ్చి పరిశీలించారు. ముఖద్వారం, ధ్వజస్తంభాన్ని 1935లో అప్పటి ధర్మకర్త దూర్జటి నరసింగరావు పునరుద్ధరణ చేసినట్లు శిలాఫలకం ఉందని గ్రామస్తులు ఈఓకు తెలిపారు. గతంలో ఇక్కడ ప్రతి పౌర్ణమికి పూజలు చేసేవారని ఈఓకు తెలిపారు. అయితే ఇది దేవదాయ శాఖ పరిధిలో లేదని, ప్రభుత్వ సహకారంతో ముఖ ద్వారాన్ని పునఃనిర్మాణం చేసి స్థలాన్ని పరిరక్షిస్తామని ఈఓ హామీ ఇచ్చారు. ధర్మకర్త వారసులు దూర్జటి నరసిహారావు, దూర్జటి పవన్‌కుమార్, కటారుపల్లి గ్రామస్తులు తుంగ వేణుగోపాల్‌రెడ్డి, వేమన ఆలయ పీఠాధిపతి నందావేమారెడ్డి, సుధాకరరెడ్డి, ఆనంద్, మధు, గంగయ్యయాదవ్, వెంకటేశ్వర్లు, ద్వారనాల గ్రామస్తులు, ఓబుళరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్లో ధరల 'మంట'.. కొంటేనే ఇంట్లో వంట

- అమాంతం పెరిగిన కూరగాయల ధరలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కనగానపల్లి: మార్కెట్‌లో కూరగాయల ధరలు మండుతున్నాయి. వేసవిలో రైతులు పెద్దగా కాయగూరల పంటలు సాగు చేయలేదు. దీంతో దిగుబడి కూడా తగ్గిపోయింది. ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.

మార్కెట్లలో కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ధరలను చూసి సామాన్య ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. టమాట దగ్గర నుంచి మిరపకాయలు, బెండ, బీర కాయలు, బీట్ రూట్, బంగాళదుంప, క్యారెట్, వంకాయలు ఇలా ఏది కొనాలన్నా కేజీ రూ.50 నుంచి రూ.100 పైగా పలుకుతున్నాయి. వీటితో పాటు ఆకుకూరలు, కొత్తిమీర కొనాలన్నా కట్ట రూ.20 నుంచి రూ.50 చెబుతున్నారని గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు చికెన్, మాంసం, కోడు గుడ్ల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతుండటంతో ఏమి కొని తినాలో అర్థం కావటం లేదని సామాన్యులు మండిపడుతున్నారు.


కనగానపల్లి మార్కెట్లో విక్రయిస్తున్న కూరగాయలు

మార్కెట్లలో ఉన్న కూరగాయల ధరలు

కూరగాయల పేర్లు	ధర (కేజీ కి)
టమాట	రూ.80
బీరకాయలు	రూ.100
పచ్చి మిరపకాయలు	రూ.100
బెండకాయలు	రూ.100
వంకాయలు	రూ.60
బీట్ రూట్	రూ.50
క్యారెట్	రూ.80
బంగాళాదుంపలు	రూ.75
చిక్కుడు కాయలు	రూ.150
బీన్స్	రూ.200
చికెన్	రూ.300
మటన్	రూ.800
కోడిగుడ్లు (డజన్)	రూ.80

ఏమి కొనాలన్నా భయంగా ఉంది

సంతలో కూరగాయలు ఏమి కొనాలన్నా ధరలు చూస్తే భయమేస్తోంది. ఎప్పుడు లేని విధంగా కూరగాయలు ధరలు పెరిగిపోయాయి. రూ.500 తీసుకుని సంతకు వెళ్తే నాలుగైదు కేజీల కూరగాయలు కూడా కొనలేకపోతున్నాం. ధరలు ఇలా ఉంటే ఏమి కొని తినాలో తెలియడం లేదు.

– నారాయణమ్మ, గృహిణి, కనగానపల్లి

ధరలు చాలా పెరిగాయి

మార్కెట్లలో కూరగాయల ధరలు ఎప్పుడూ లేని విధంగా పెరిగాయి. సంతలో ఏమి కొనాలన్నా కేజీ రూ. వంద దాకా చెబుతున్నారు. సామాన్యులు కూరగాయలు కొనే పరిస్థితి లేదు. దీనికి తోడు మాంసం, కోడిగుడ్ల ధరలు కూడా బాగా పెరిగాయి. నిత్యావసరాలకు చాలా డబ్బు వెచ్చించాల్సి వస్తోంది.

– రామకృష్ణ, కోనాపురం, కనగానపల్లి మండలం

రేపు కురుబ విద్యార్థులకు పురస్కారాలు

పుట్టపర్తి అర్బన్: కనకదాస ప్రతిభా పురస్కారాలను ఈనెల 8వ తేదీన ప్రదానం చేయనున్నట్లు కనకదాస ఉద్యోగుల సంఘం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. జిల్లాలో పది, ఇంటర్, నీట్, జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు హిందూపురంలోని పాండురంగ నగర్‌లో ఉన్న కనకదాస కల్యాణ మంటపంలో పురస్కారాలు ప్రదానం చేస్తామని తెలిపారు.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

మడకశిర: పట్టణంలోని ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి బీకాం కంప్యూటర్స్,బీకాం, బీఏ పొలిటికల్ సైన్స్, బీఎస్సీ గ్రూపుల్లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ హేమలత తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



క్లుప్తంగా

ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

చెన్నేకొత్తపల్లి: 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏపీ మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు గురువారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు. ప్రవేశ పరీక్షలో పాస్ అయిన విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని తెలిపారు. అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు జరుగుతున్నాయని వెల్లడించారు. పై తరగతులతో పాటు ఇంటర్‌లో ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో చేరదలచిన విద్యార్థులు కళాశాల పని వేళల్లో సర్టిఫికెట్లతో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో మహా చండీయాగం


చండీయాగం నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని గుడ్డిబావి వీధిలో ఉన్న త్రిలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా మహా చండీయాగం నిర్వహించారు. ఆలయ అర్చకులు రాఘవశర్మ త్రిలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం మహా చండీయాగం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని హోమం వద్ద పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

రుణాలు రెన్యూవల్ చేసుకోండి

అమడగూరు: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో పంట రుణాలను తీసుకున్న రైతులు ఈ నెల 15లోగా రెన్యూవల్ చేసుకోవాలని అమడగూరు బ్యాంకు సిబ్బంది తెలిపారు. ఇప్పటికే 95 శాతం మంది రైతులు వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన రైతులు జామీనుదారులను తీసుకువచ్చి, వడ్డీ చెల్లించి ఈ నెల 15 లోపు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. తర్వాత వడ్డీ చెల్లించినా ప్రభుత్వ పరిహారం వర్తించదన్నారు.

జిల్లా క్రికెట్ జట్టుకు బాలికల ఎంపిక


క్రీడాకారిణులను అభినందిస్తున్న కోచ్‌లు

ధర్మవరం అర్బన్: వెంకటగిరిలో ఈనెల 7నుంచి 13వరకు జరగనున్నఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నీకి అండర్–19, అండర్ –23 విభాగంలో ధర్మవరం నుంచి ముగ్గురు బాలికలు ఎంపికైనట్లు కోచ్‌లు రాజశేఖర్, వృద్విలు తెలిపారు. పట్టణానికి చెందిన నాగజ్యోతి, తేజుదీపికలు అండర్–19 విభాగంలో అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్–23 జిల్లా జట్టుకు అనూష ఎంపికైనట్లు తెలిపారు. సదరు క్రీడాకారిణులను గురువారం అభినందించారు.

ముగిసిన శిక్షణా శిబిరం


నీట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: ముదిగుబ్బ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరం గురువారం ముగిసింది. ఎంఈఓ రమణప్ప హాజరై మాట్లాడారు. నీట్‌లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థి గణేష్ నాయక్, జ్యోతి ప్రసాద్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. గ్రంథాలయ అధికారి బొజ్జే నాయక్, పాముదుర్తి గ్రంథాలయ అధికారి ప్రతాప్ పాల్గొన్నారు.

జోరుగా విత్తన వేరుశనగ పంపిణీ

- ఇంతవరకు 14,560 మంది రైతులకు 13,030.39 క్వింటాళ్ల పంపిణీ

మడకశిర: నియోజకవర్గంలో జోరుగా విత్తన వేరుశనగ పంపిణీ సాగుతోంది. మడకశిర వ్యవసాయ డివిజన్ పరిధిలోని 71 ఆర్బీకేల్లో ఇంత వరకు 14,560 మంది రైతులకు 13,030.39 క్వింటాళ్ల విత్తనకాయలను పంపిణీ చేసినట్లు ఏడీఏ కృష్ణమీనన్ తెలిపారు. మడకశిర మండలంలో 4,819 మంది రైతులకు 4003, అమరాపురం 3,719 మంది రైతులకు 3,356.30, గుడిబండ 3,119 మంది రైతులకు 2,796, అగళి 1,726 మంది రైతులకు 1,465.60, రొళ్ల మండలంలో 1,177 మంది రైతులకు 1,409.49 క్వింటాళ్ల చొప్పున విత్తనాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంకా విత్తనం అవసరమైన రైతులు ఆర్బీకేల్లో తమ పేర్లను నమోదు చేసుకుంటే అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దంచికొట్టిన వర్షం


ధర్మవరంలో గాంధీనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద చేరిన వర్షపునీటిలో వెళ్తున్న బస్సు


బత్తలపల్లిలో ఆర్డీటీ ఆస్పత్రి సమీపంలో వర్షం నీటితో పొంగి పొర్లుతున్న చెక్‌డ్యాం

బత్తలపల్లి: బత్తలపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. 63.4 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌ఓ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ గురువారం తెలిపారు. వర్షం వల్ల కొన్ని గ్రామాల్లో చిన్నచిన్న కుంటలకు నీరు చేరింది. ఆర్డీటీ ఆసుపత్రి ప్రాంగణంలోని చెక్‌డ్యాం నిండి పొంగిపోర్లింది. వర్షాలు ఆశాజనకంగా కురుస్తుండడంతో రైతుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. పొలాలను దుక్కులు చేసేందుకు వ్యవసాయ పరికరాలను సిద్ధం చేసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలను తీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

ధర్మవరం అర్బన్: ధర్మవరం పట్టణంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రైల్వే అండర్ బ్రిడ్జిలు జలమయం అయ్యాయి. పట్టణంలోని గాంధీనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపునీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ద్విచక్ర వాహన దారులు నీటిలో వెళ్లలేక అవస్థలు పడ్డారు. బస్సులు, కార్లు, పెద్ద వాహనాలు నీటిలో వెళుతుండగా నీరు మొత్తం వాహనాల్లోకి చేరాయి.

నల్లచెరువు: మండల కేంద్రంలో గురువారం ఉరుములతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. దీంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. వారపు


నల్లచెరువులో వర్షం కురుస్తున్న దృశ్యం

సంతలో కూరగాయలు తడిసిపోవడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతీయ రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో పలు ద్విచక్ర వాహన దారులు ఇబ్బందులు పడ్డారు.

మీతోనే ఉంటా.. అధైర్యపడొద్దు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ బీఎస్ మక్బూల్ అహ్మద్


హాజరైన నాయకులు,కార్యకర్తలు

- కార్యకర్తలకు భరోసా ఇచ్చిన కదిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, పార్టీ ఓటమిపై సమీక్ష చేసుకొని ముందుకు సాగుతామని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మాట్లాడారు. ముఖ్యమంత్రిగా జగనన్న దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేసి అన్నివర్గాల ఆదరణ పొందారన్నారు. అయితే పార్టీకి కంచుకోటలుగా ఉన్న గ్రామాల్లో టీడీపీకి మెజార్టీ రావడంపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇక పార్టీ ఓటమిపై కార్యకర్తలు కుంగిపోవాల్సిన అవసరం లేదన్నారు. ఎవరూ అధైర్య పడవద్దన్నారు. టీడీపీ ఇచ్చిన హామీలు అమలయ్యేలా పోరాడుదామన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పార్టీని గెలుపు అంచులు దాకా తీసుకెళ్లిన ఓటరుకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్లు తెలిపారు.

బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి


పోస్టర్లు విడుదల చేస్తున్న ఆర్డీఓ భాగ్యరేఖ, ఇతర అధికారులు


హాజరైన అధికారులు, సిబ్బంది

- ఆర్డీఓ భాగ్యరేఖ, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి

పుట్టపర్తి అర్బన్: బాల్య వివాహ నిరోధక చట్టాన్ని పక్కాగా అమలు చేస్తూ బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి సిద్ధం కావాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ, డీఎస్పీ వాసుదేవన్, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి పిలుపునిచ్చారు. చట్టం నిబంధనలపై పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందికి గురువారం శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్డీఓ మాట్లాడుతూ బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు జీఓ ఎంఎస్ 13ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి అధికారులను, సిబ్బందిని నియమించిందన్నారు. బాలికా చదువు ఇంటికి వెలుగు నింపుతుందని, ఈ విషయాలను ఆడపిల్లల తల్లిదండ్రులకు తెలియజేసి బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అనంతరం అర్బన్ డీఎస్పీ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నాయనే సమాచారాన్ని మండల పోలీస్ అధికారులకు చేరవేస్తే వారు వచ్చి తల్లిదండ్రులకు నచ్చజెప్పి చిన్న వయస్సులోనే పెళ్లి చేస్తే జరిగే అనర్థాలను తెలియజేస్తారన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 181కు సమాచారం ఇవ్వాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలలో చెప్పినా పర్వాలేదన్నారు. బాల్య వివాహాలతో జరిగే అనర్థాలపై డీసీపీఓ మహేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం బాల్య వివాహాల నిరోధక చట్టంపై ఏర్పాటు చేసిన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సీడీపీఓలు గాయత్రి, అనురాధ, వరలక్ష్మి, జిల్లా బాలల సమితి పరిరక్షణ అధికారులు నాగలక్ష్మి, మురళీ, ఐసీపీఎస్ అధికారి కొండప్ప, శిశు గృహ సిబ్బంది, వీఆర్‌ఓలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మార్కెట్లో ధరల 'మంట'.. కొంటేనే ఇంట్లో వంట

- అమాంతం పెరిగిన కూరగాయల ధరలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కనగానపల్లి: మార్కెట్‌లో కూరగాయల ధరలు మండుతున్నాయి. వేసవిలో రైతులు పెద్దగా కాయగూరల పంటలు సాగు చేయలేదు. దీంతో దిగుబడి కూడా తగ్గిపోయింది. ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.
మార్కెట్లలో కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ధరలను చూసి సామాన్య ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. టమాట దగ్గర నుంచి మిరపకాయలు, బెండ, బీర కాయలు, బీట్ రూట్, బంగాళాదుంప, క్యారెట్, వంకాయలు ఇలా ఏది కొనాలన్నా కేజీ రూ.50 నుంచి రూ.100 పైగా పలుకుతున్నాయి. వీటితో పాటు ఆకుకూరలు, కొత్తిమీర కొనాలన్నా కట్ట రూ.20 నుంచి రూ.50 చెబుతున్నారని గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు చికెన్, మాంసం, కోడు గుడ్ల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతుండటంతో ఏమి కొని తినాలో అర్థం కావటం లేదని సామాన్యులు మండిపడుతున్నారు.


కనగానపల్లి మార్కెట్లో విక్రయిస్తున్న కూరగాయలు

మార్కెట్లలో ఉన్న కూరగాయల ధరలు	
కూరగాయల పేర్లు	ధర (కేజీ కి)
టమాట	రూ.80
బీరకాయలు	రూ.100
పచ్చి మిరపకాయలు	రూ.100
బెండకాయలు	రూ.100
వంకాయలు	రూ.60
బీట్ రూట్	రూ.50
క్యారెట్	రూ.80
బంగాళాదుంపలు	రూ.75
చిక్కుడు కాయలు	రూ.150
బీన్స్	రూ.200
చికెన్	రూ.300
మటన్	రూ.800
కోడిగుడ్లు (డజన్)	రూ.80

ఏమి కొనాలన్నా భయంగా ఉంది

సంతలో కూరగాయలు ఏమి కొనాలన్నా ధరలు చూస్తే భయమేస్తోంది. ఎప్పుడు లేని విధంగా కూరగాయలు ధరలు పెరిగిపోయాయి. రూ.500 తీసుకుని సంతకు వెళ్తే నాలుగైదు కేజీల కూరగాయలు కూడా కొనలేకపోతున్నాం. ధరలు ఇలా ఉంటే ఏమి కొని తినాలో తెలియడం లేదు.

– నారాయణమ్మ, గృహిణి, కనగానపల్లి

ధరలు చాలా పెరిగాయి

మార్కెట్లలో కూరగాయల ధరలు ఎప్పుడూ లేని విధంగా పెరిగాయి. సంతలో ఏమి కొనాలన్నా కేజీ రూ. వంద దాకా చెబుతున్నారు. సామాన్యులు కూరగాయలు కొనే పరిస్థితి లేదు. దీనికి తోడు మాంసం, కోడిగుడ్ల ధరలు కూడా బాగా పెరిగాయి. నిత్యావసరాలకు చాలా డబ్బు వెచ్చించాల్సి వస్తోంది.

– రామకృష్ణ, కోనాపురం, కనగానపల్లి మండలం


చెన్నేకొత్తపల్లి సమీపంలో ఉన్న కొండలో నెలకొన్న పచ్చదనం

పచ్చదనం పరిచేలా..

మొన్నటి వరకూ విపరీతమైన ఎండలకు మోడు వారిన చెట్లు ఇటీవల కురిసిన వర్షాలకు చిగురించాయి. చెన్నేకొత్తపల్లి మండల వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలకు ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తోంది. నేలతల్లికి పచ్చాని రంగేసినట్లు కనువిందు చేస్తోంది. కొండలు, జాతీయ రహదారి పక్కన పెంచిన చెట్లు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఇరువైపులా ఉన్న చెట్లు చూపరులను ఆకర్షించడమే కాదు.. ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. వర్షం రాకతో మూగ జీవాలకు పశుగ్రాసం సమస్య తీరనుంది.

– చెన్నేకొత్తపల్లి:


చెన్నేకొత్తపల్లి సమీపంలో జాతీయ రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లు

క్షయ వ్యాధి నివారణకు టీకాలు

చెన్నేకొత్తపల్లి: మండలంలోని ఎన్‌ఎస్‌గేట్ పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో గురువారం క్షయ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రతి గురువారం ఆయా గ్రామాల్లోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో ఎన్‌ఎస్‌గేట్ డాక్టర్ రవినాయక్, డాక్టర్ ఉదయ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బీసీజీ టీకాలు వేశారు. ఈ కేంద్రాల ద్వారా క్షయ వ్యాధిపై ఉన్న అపోహలు, వాటి నివారణ చర్యలు, క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని వైద్యులు తెలిపారు. క్షయ వ్యాధి నివారణకు బీసీజీ టీకా వేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


న్యామద్దెలలో మహిళకు బీసీజీ టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

ముఖద్వారం పునరుద్ధరణకు చర్యలు


ధ్వజస్తంభాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి


దుండగులు ధ్వంసం చేసిన ముఖద్వారం

గాండ్లపెంట: కటారుపల్లి క్రాస్ సమీపంలో లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి సంబంధించిన ముఖద్వారం, ధ్వజస్తంభాన్ని కదిరి ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. నెల రోజుల క్రితం దుండగులు ఇక్కడ గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపి ముఖ ద్వారాన్ని ధ్వంసం చేశారు. దీంతో గాండ్లపెంటకు చెందిన ధర్మకర్త వారసులు, కటారుపల్లి గ్రామస్తులు ఆలయ ఈఓను కలిసి ధ్వజస్తంభం, ముఖదారాన్ని పరిరక్షించాలని కోరారు. ఆలయ ఈఓ వచ్చి పరిశీలించారు. ముఖద్వారం, ధ్వజస్తంభాన్ని 1935లో అప్పటి ధర్మకర్త దూర్జటి నరసింగరావు పునరుద్ధరణ చేసినట్లు శిలాఫలకం ఉందని గ్రామస్తులు ఈఓకు తెలిపారు. గతంలో ఇక్కడ ప్రతి పౌర్ణమికి పూజలు చేసేవారని ఈఓకు తెలిపారు. అయితే ఇది దేవదాయ శాఖ పరిధిలో లేదని, ప్రభుత్వ సహకారంతో ముఖద్వారాన్ని పునఃనిర్మాణం చేసి స్థలాన్ని పరిరక్షిస్తామని ఈఓ హామీ ఇచ్చారు. ధర్మకర్త వారసులు దూర్జటి నరసిహారావు, దూర్జటి పవన్‌కుమార్, కటారుపల్లి గ్రామస్తులు తుంగ వేణుగోపాల్‌రెడ్డి, వేమన ఆలయ పీఠాధిపతి నందావేమారెడ్డి, సుధాకరరెడ్డి, ఆనంద్, మధు, గంగయ్యాయాదవ్, వెంకటేశ్వర్లు, ద్వారనాల గ్రామస్తులు, ఓబుళరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

రేపు కురుబ విద్యార్థులకు పురస్కారాలు

పుట్టపర్తి అర్బన్: కనకదాస ప్రతిభా పురస్కారాలను ఈనెల 8వ తేదీన ప్రదానం చేయనున్నట్లు కనకదాస ఉద్యోగుల సంఘం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. జిల్లాలో పది, ఇంటర్, నీట్, జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు హిందూపురంలోని పాండురంగ నగర్‌లో ఉన్న కనకదాస కల్యాణ మంటపంలో పురస్కారాలు ప్రదానం చేస్తామని తెలిపారు.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

మడకశిర: పట్టణంలోని ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి బీకాం కంప్యూటర్స్,బీకాం, బీఏ పొలిటికల్ సైన్స్, బీఎస్సీ గ్రూపుల్లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ హేమలత తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ధర్మవరం డివిజన్
9912220727, 9912220726, 9010593486